
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 22-10- 2026 సంపుటి : 6 సంచిక : 248 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్



2లో

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

అమెరికాలో ఉండలేం!

- భారత్ కు తరలివస్తున్న ఐటీ నిపుణులు
- 2026లో ఆల్ టైమ్ రికార్డు దిశగా వలసలు
- ఈ తొమ్మిది నెలల్లోనే 12,700 మంది స్వదేశానికి రాక
- హెచ్1బీ వీసా అనిశ్చితి, లేఆఫ్స్ తో ఆందోళన
- భారత్ లో గ్లోబల్ కంపెనీల విస్తరణతో పెరుగుతున్న అవకాశాలు



2లో

రాష్ట్ర పక్షిని బోనులో బంధిస్తే

కఠిన చర్యలు: సీపీ సజ్జనార్



హైదరాబాద్, **అభ్యుదయం**

తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను బోనులో బంధించి పైశాచికానందాన్ని పొందితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. దసరా సందర్భంగా కొంతమంది పోకిరీలు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పాలపిట్టలను బంధించిన విషయం తెలిసిన సిటీ పోలీసులు.. రంగంలోకి దిగి నాలు పాలపిట్టలను కాపాడి, అటవీ శాఖ అధికారుల సహకారంతో స్వేచ్ఛగా వదిలేసినట్లు తెలిపారు. ఈ మేరకు సీపీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నగర ప్రజలకు దిశా నిర్థేశం చేస్తూ పోస్టు చేశారు. ఉప్పల్ మినీ స్టేడియంలో జరిగిన దసరా వేడుకల్లో పాలపిట్టను ఎగురవేసిన ఘటనపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ఉప్పల్‌కు చెందిన చంద్రశేఖర్, పరమేశ్వర్ రెండ్డితోపాటు మరికొందరి ప్రమేయం ఉననట్లు గుర్తించినట్లు మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా అటవీ అధికారి వేణుమాధవ్ తెలిపారు.

వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన దసరా వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి తదితరులు పాలపిట్టలను ఎగురవేశారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తుల తెలిపారు.

మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ భేటీ

పాల్గొననున్న డిప్యూటీ సీఎం,- టీపీసీసీ అధ్యక్షుడు
ఎల్నినో పరిస్థితులు..- తీసుకోవాల్సిన చర్యలపై చర్చ



హైదరాబాద్, **అభ్యుదయం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో ఇండీ కూటమి ఆధ్వర్యంలో నవంబరు 1న జరగనున్న భారీ ర్యాలీపై ఈ భేటీలో చర్చించనున్నారు. ప్రగతి భవన్‌లో జరగనున్న ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటు డీసీసీ అధ్యక్షులు కూడా పాల్గొననున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభా వం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది, ప్రభు త్వం తరఫున తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలేంటన్న దానిపై ఈ సమావేశంలో సమీక్షించనున్నారు. అలాగే నవంబరు 1న ఎస్ఐఆర్‌కు వ్య తిరేకంగా ఢిల్లీలో జరగనున్న భారీ ర్యాలీలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర ముఖ్య నేతలు తప్పనిసరిగా పాల్గొనాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి వివరించనున్నారు. ఇక మార్చిలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ నవంబరు 6న ముగియనుంది. ఈ నేపథ్యంలో పార్టీ తరపున ఓటరు నమోదు కార్యాచరణ వేగవంతం చేయడంపై రెండు నియోజకవర్గాల పరిధిలోని ఆరు ఉమ్మడి జిల్లాల ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌చార్జి మంత్రుల కు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు.



కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న కేపీ వివేకానంద

హైదరాబాద్, **అభ్యుదయం**

బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద తన పుట్టినరోజు పురసరించుకుని పార్టీ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆయనకు ఆశీస్సులు అందజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండునూరేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నతంగా ఎదగాలని దీవించారు.

కేసీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, అటవీ అభివృద్ధిసంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఉన్నారు.

- మిగతా 2లో పేజీలో



మద్యం అమ్మకాల్లో మాత్రం

అద్భుతమైన ప్రణాళిక

- దసరాకు పల్లెల్లో పారిన మద్యపుటేరులు
- పండుగనాడు రూ. 755 కోట్ల అమ్మకాలు
- 19 నాటికే రూ.2,054 కోట్లు దాటిన విక్రయాలు

హైదరాబాద్,అభ్యుదయం చెరువులు ఎండిపోయి.. కాలువల్లో నీరు లేక, వేసిన పంటలు చేతికి రాక రైతాంగం నెత్తీనోరూ కొట్టుకుంటుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన సర్కార్, మద్యం అమ్మకాల్లో మాత్రం అద్భుతమైన ప్రణాళికను అమలుచేసింది. నీళ్లను ఎత్తిపోసేందుకు, విద్యుత్తు సరఫరా చేయడంలో చేతులెత్తేసిన పాలకులు, రాష్ట్రంలోని 17 మద్యం డిపోల నుంచి లారీల కొద్దీ మద్యం

మిగతా 2లో

రాష్ట్ర అధికార పీఠంలో అంతర్గత యుద్ధం తారాస్థాయికి

- ఉత్సవ విగ్రహంగా మిగిలిన సీనియర్ మంత్రి
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాఖలన్నీ ముఖ్యనేత గుప్పిట్లోకి..
- సీఎంవో కనుసన్నల్లో రెండు శాఖల కీలక విభాగాలు
- పౌరసరఫరాల్లో పోలీస్ మార్ యాక్షన్.. మంత్రికి తెలియకుండా దాడులు, అరెస్టులు
- ఇరిగేషన్‌లో పాగా వేసిన పారుగు రాష్ట్ర అధికారులు
- బిల్లులు, పోస్టింగుల్లో మంత్రి ఉత్తమ్ సిఫార్సుకు బ్రేక్



హైదరాబాద్ అభ్యుదయం

రాష్ట్ర అధికార పీఠంలో అంతర్గత యుద్ధం తారాస్థాయికి చేరిందా? ముఖ్యనేత క్రమంగా సీనియర్ మంత్రుల శాఖలను తన గుప్పిట్లోకి తీసుకుంటున్నరా? ఇప్పటికే సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఏకాకిని చేసేశారా? ఆయన శాఖల్లో పోస్టింగులు, బదిలీల నుంచి కాంట్రాక్టర్ల బిల్లులు తదితర అన్ని కీలక నిర్ణయాలు ఉన్నత స్థాయిలో జరిగిపోతున్నయా? ఆయనను ఉత్సవ విగ్రహంగా మార్చే వ్యూహం అమలవుతున్నదా? ప్రస్తుతం సచివాలయ వర్గాల్లో జరుగుతున్న చర్చ ఇది.పౌరసరఫరాల శాఖ, సాగునీటిపారుదల శాఖల్లో ఉత్తమ్ ఆదేశాలకు బ్రేకులు వేశారని చెప్పుకుంటున్నరు. ముఖ్యనేత కనుసన్నల్లోనే మొత్తం యంత్రాంగం నడుస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

మిగతా 2లో



పులివెందులలో దాడుల పర్వం..

- వైసీపీ నేతల ఆస్తులే లక్ష్యంగా దాడులు
- చికెన్ సెంటర్, కౌన్సిల్ అభ్యర్థి చెక్ బుక్కులు తగులబెట్టారు
- భయపెట్టేందుకు 900 కేసులు పెట్టారు
- వైఎస్ అవినాశ్ రెడ్డి

2లో

శాంతిభద్రతల్లో ఆదర్శంగా ఏపీ

అక్టోబరు 21న లడఖ్‌లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ పదిమంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

శాంతిభద్రతలతోనే పెట్టుబడులు:

ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని చంద్రబాబు అన్నారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడంలో, నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో, మత కలహాలను అరికట్టడంలో పోలీసులు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని చెప్పారు. భద్రతపై నమ్మకం ఉన్న ప్రాంతాలకే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటై ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అందుకే తాను అధికారంలో ఉన్నప్పుడల్లా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ భద్రతకు భంగం కలిగించే కుట్రలను ఛేదించి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిందని అభినందించారు. పోలీసు విధుల్లో ధైర్యంతోపాటు మానవత్వం కూడా అవసరమని సీఎం సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారని, కొందరు భయంతో, మరికొందరు కన్నీళ్లతో వస్తారని చెప్పారు. వారి సమస్యలను సానుభూతితో విని, గౌరవంగా వ్యవహరించి, సత్వర పరిష్కారం చూపాలని కోరారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీలు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత:

నేరాలకు పాల్పడే పద్ధతులు మారుతున్నందున దర్యాప్తు విధానాల్లోనూ మార్పులు రావాలని చంద్రబాబు అన్నారు. ఒక్క ఫోన్‌కాల్, లింక్, సందేశంతో జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్నవారు సైతం ఈ మోసాలకు బలి అవుతున్నారని అన్నారు. నేరాలను ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, అవి జరగకుండా నివారించడం అత్యుత్తమ పోలిసింగ్ కు నిదర్శనమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను గుర్తించడంతోపాటు, డేటా విశ్లేషణతో వాటి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీయాలని సూచించారు. డ్రోన్ల వినియోగాన్ని నిఘా సహా వివిధ అవసరాలకు విస్తరించాలని చెప్పారు. ఏఐ లాంటి సాంకేతికతను ఉపయోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ఏపీ పోలీసులే అగ్రగాములనే గుర్తింపు దేశవ్యాప్తంగా రావాలని ఆకాంక్షించారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్య సాధనలో పోలీసుల పాత్ర కీలకమని సీఎం పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్ర...

సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం

రామకృష్ణారెడ్డి కోరారుఇవాళ కూడా పరిషత్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా 11 జిల్లాల్లో 76 ఘటనలు జరిగాయని, సుప్రీంకోర్టు ఆదేశాలున్నా బరితెగిస్తున్న వ్యవహారాన్ని తిరిగి అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

పరిషత్ ఎన్నికల్లోనూ అదే తీరు:

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కార్పొరేషన్లు, మున్సిపాలిటీల నామినేషన్ల ఉపసంహరణ గడువు ఇవాళ్టితో ముగిసింది. అలాగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ రెండు ఓవర్ ల్యాప్ కావడం గందరగోళానికి దారి తీస్తోంది. ఇది కాకుండా మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా మా అభ్యర్థుల్ని అడ్డుకోవడం, స్క్రూటినీలో అడ్డగోలుగా తిరస్కరించడం, స్క్రూటినీకి మా అభ్యర్థులు రానివ్వకుండా అడ్డుకోవడం చేశారు. అలాగే విత్ డ్రా చేసుకోమనే బెదిరింపులు కూడా కొనసాగాయి. ఆ విధంగా పోలీసుల తప్పుడు కేసులు, వీళ్ల అండతో టీడీపీ నాయకుల బెదిరింపులు కొనసాగాయి. ఈ కారణాల వల్లే మా అభ్యర్థులు కొన్ని చోట్ల విత్ డ్రా చేసుకున్నారు తప్ప డమ్మీగా నిలబడటమో, వైఎస్సార్సీపీ తరపున నిలబడాలన్న కోరిక వారికి లేకపోవడమూ కాదు. పోలీసులు, అధికారుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల నుంచి నుంచి తప్పించుకునేందుకు, గంజాయి, ఇతర తప్పుడు కేసుల్లో ఇరికిస్తామనే బెదిరింపులు వస్తూనే ఉన్నాయి. ఇవాళ మొదలైన పరిషత్ ఎన్నికల నామినేషన్లలోనూ ఇవన్నీ కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వీటిపై ఫిర్యాదులు చేస్తున్నా ప్రయోజనం ఉండటం లేదు. పోలీసులకు, డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నా ఫలితం లేదని ఎస్ఈసీకి చెప్తే ఆయన ఆ ఫిర్యాదుల్ని తిరిగి వారికే పంపడం, అధికారులకు నీతి సూత్రాలు చెప్పడం జరుగుతూనే ఉన్నాయి. ఆచరణలో మాకు పై నుంచి ఒత్తిడి ఉంది, ఏమనుకోకండి, మీరు నామినేషన్లు వేయొద్దని బుజ్జగింపులు, బెదిరింపులు, ఇవేవీ కుదరకపోతే తప్పుడు కేసులు పెడుతున్నారు. వీటిపైనే మేం కింది కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసినా ఫలితం లేక సుప్రీంకోర్టు వరకూ వెళ్లాం. సుప్రీంకోర్టు ఒక మంచి తీర్పు ఇచ్చింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. ఓ నిర్ణయం తీసుకోవాలని చెప్పడం, డీజీపీకి సీసీటీవీ కెమెరాలు పెట్టాలని చెప్పడం మంచి పరిణామాలే.

పులివెందులలో దాడుల పర్వం..

పులివెందుల,పులివెందులలో వైసీపీ నాయకుల ఆస్తులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, దీని వెనుక అధికార కూటమి నేతల హస్తం ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, వైసీపీ నేతల ఆస్తులను ధ్వంసం చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత వారం రోజులుగా పులివెందులతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయని అవినాశ్ రెడ్డి తెలిపారు. నాలుగు రోజుల క్రితం పులివెందులలో ఓ చికెన్ సెంటర్‌ను తగలబెట్టారని, ఈ ఘటనలో టీడీపీ నేతలు విజయ్ కుమార్ రెడ్డి, షమీర్‌ల ప్రమేయం స్పష్టంగా ఉన్నప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

అలాగే, కౌన్సిల్ అభ్యర్థి నిరంజన్ రెడ్డికి చెందిన చెక్ బుక్కులను కూడా కాల్చివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల గురించి స్పష్టమైన సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఘటనల సమయంలో పోలీసులు అక్కడే ఉండి హింసను ప్రోత్సహిస్తున్నారనే అనుమానం కలుగుతోందని అన్నారు.
నామినేషన్ కేంద్రం వద్ద జరిగిన ఘటనకు సంబంధించి 900కి పైగా కేసులు నమోదు చేశారని, సంబంధం లేని వారిని కూడా అరెస్టు చేస్తున్నారని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. భయాందోళనలు సృష్టిస్తే వైసీపీ కార్యకర్తలు ప్రచారానికి రారని అధికార పక్షం భావిస్తోందని విమర్శించారు.
పోలీసు, పరిపాలన యంత్రాంగంతో ఈ విధమైన బుల్డోజర్ పాలన అవసరమా? అని ఆయన ప్రశ్నించారు.
ఓ ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టే ప్రయత్నం చేయడం, అభివృద్ధి పనుల కోసం కేటాయించిన బైక్‌ను తగలబెట్టడం వంటి ఘటనలు కూడా జరిగాయని చెప్పారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసి, ప్రచారం చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.

రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

మద్యం అమ్మకాల్లో మాత్రం అద్భుతమైన ప్రణాళిక

సీసాలను మారుమూల పల్లెలకు సైతం నిరంతరాయంగా తరలించగలిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేండ్ల కాలంలో ఏ ఏడాదికి ఆ ఏడాది మద్యం ఏరులు పారించడంలో రికార్డులు సృష్టిస్తున్నది. ఈ ఏడాది దసరా పండుగకు రూ.755.14 కోట్ల విలువైన మద్యం విక్రయించింది. నిరుడు దసరాకు రూ.697.23 కోట్లతో పోలిస్తే రూ.57.91 కోట్లు అధికం. ఇంత కరువు కాలంలోనూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సుమారు 8.3 శాతం మేర వ్యాపారం పెంచుకున్నది. విచిత్రం ఏమిటంటే గత దసరా పండుగ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి నేపథ్యంలో ఆశావహులైన అభ్యర్థులు ఖర్చు పెట్టడంతో మద్యం విక్రయాలు బాగానే జరిగాయి.



కానీ ఇప్పుడు ఏదీ లేకుండానే పాత రికార్డును అధిగమించడం గమనార్హం. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అందించిన నివేదికల ప్రకారం.. రాష్ట్రంలోని 2,620 వైన్‌షాపులు, 1,133 బార్లలో మద్యం అమ్మకాలు ఆకాశాన్ని తాకాయి. అక్టోబర్ నెల మొదటి 19 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మొత్తం మద్యం విక్రయాల విలువ ఏకంగా రూ.2,054.51 కోట్లకు చేరుకున్నది. నిరుడు ఇదే సమయానికి నమోదైన అమ్మకాలు రూ.1,499.46 కోట్లతో పోలిస్తే ఏకంగా రూ.555.5 కోట్ల నికర పెరుగుదల. ఇందులో లికర్ అమ్మకాలు 14.16 లక్షల కేసుల నుంచి 18.38 లక్షల కేసులకు, బీర్ల విక్రయాలు 21.55 లక్షల కేసుల నుంచి ఏకంగా 30.37 లక్షల కేసులకు పెరిగాయి.

గతంలో పది రోజుల వ్యవధిలో 17 లక్షల వరకు బీర్లు అమ్ముడు పోవడమే గరిష్ఠం అనుకుంటే, ఈ ఏడాది కేవలం 19 రోజుల వ్యవధిలోనే బీర్ల అమ్మకాలు ఏకంగా 30 లక్షల కేసుల మైలురాయిని దాటిపోవడం గమనార్హం. పంటలకు సాగునీరు పారించలేకపోయినా, మద్యం సరఫరాలో ఒక గంట కూడా కొరత రాకుండా ప్రభుత్వం నడిపించిన తీరు చూస్తే ఖజానా వేట తప్ప పాలకులకు ప్రజారోగ్యం గానీ, గ్రామీణ రైతాంగ క్షేమం గానీ పట్టలేదని తేటతెల్లమవుతున్నది. వ్యవసాయానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించడంలో గానీ, ఎండిపోతున్న ఆయకట్టుకు తాతాలికంగా నీరందించేందుకు నిధులు విడుదల చేయడంలో గానీ కనిపించని చురుకుదనం, మద్యం డిపోల నిర్వహణలో, మద్యం సరఫరా గొలుసులో కనిపించడం పాలకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

అమెరికాలో ఉండలేం!

దశాబ్దాలుగా కొనసాగిన బ్రెయిన్ డ్రెయిన్ ధోరణి క్రమంగా తిరగబడుతోంది. మెరుగైన ఉద్యోగ అవకాశాల కోసం అమెరికాకు వెళ్లిన భారతీయ ఐటీ నిపుణులు ఇప్పుడు స్వదేశానికి తిరిగొస్తున్నారు. అమెరికాలోని ప్రముఖ అంతర్జాతీయ ఐటీ, సాంకేతిక సంస్థల్లో పనిచేస్తున్న వైట్ కాలర్ ఉద్యోగులు భారత్ లో స్థిరపడేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్టాఫింగ్ సంస్థల గణాంకాల ప్రకారం 2026 తొలి తొమ్మిది నెలల్లోనే దాదాపు 12.700 మంది టెక్ నిపుణులు అమెరికాను వీడి భారత్ కు చేరుకున్నారు. 2023 లో 7,200 మంది, 2024 లో 9,800 మంది, 2025 లో 15,100 మంది స్వదేశానికి తిరిగొచ్చినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. ఈ ఏడాది కూడా ఇదే ధోరణి కొనసాగితే గత రికార్డులు బద్దలయ్యే అవకాశం ఉంది. అమెరికాలో స్థిరపడటమే లక్ష్యంగా భావించిన అనేక మంది ఇప్పుడు భారత్ లో పెరుగుతున్న అవకాశాలవైపు దృష్టి సారిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, పుణె, గురుగ్రామ్ వంటి నగరాలు వారికి ప్రధాన గమ్యస్థానాలుగా మారుతున్నాయి.

భారత్ లో గ్లోబల్ కంపెనీల విస్తరణ:
దేశంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల విస్తరణ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ కు మరో ప్రధాన కారణంగా నిలుస్తోంది.
అమెరికాకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలతో పాటు పలు అంతర్జాతీయ సంస్థలు భారత్ లో తమ పరిశోధన, అభివృద్ధి, ఇంజినీరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి.
హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఈ కేంద్రాల కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. గతంలో విదేశీ కంపెనీలకు సహాయక సేవలు అందించడానికే పరిమితమైన అనేక కేంద్రాలు ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి రంగాల్లో కీలక ప్రాజెక్టులను భారత్ నుంచే నిర్వహిస్తున్నారు. దీంతో అంతర్జాతీయస్థాయి అనుభవం ఉన్న నిపుణులకు దేశంలోనే ఉన్నతస్థాయి ఉద్యోగాలు, నాయకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశాలు లభిస్తున్నాయి. అమెరికాతో పోలిస్తే వేతనాల్లో వ్యత్యాసం ఉన్నప్పటికీ, మెరుగైన హోదాలు, కెరీర్ పురోగతి, అంతర్జాతీయ ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశాలు వారిని ఆకర్షిస్తున్నాయి.

వేతనాల వ్యత్యాసం ప్రధాన సవాలు:
అమెరికాను వీడి భారత్ కు రావడం అంత సులభమైన నిర్ణయం కాదు. అక్కడ లభించే అధిక వేతనాలతో పోలిస్తే భారత్ లో జీతాలు తక్కువగా ఉండటంతో చాలామంది ఆదాయంలో సర్దుబాటు చేసుకోవాల్సి వస్తోంది.అమెరికా నుంచి అత్యున్నత సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా అనుభవం. ఆవిష్కరణల ఆలోచనలతో కూడిన నిపుణులు భారత్ కు తిరిగిరావడం దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా మారే అవకాశముంది. ముఖ్యంగా కృత్రిమ మేధ, సాఫ్ట్ వేర్ అభివృద్ధి, క్లౌడ్ టెక్నాలజీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో నైపుణ్యాల లభ్యత పెరిగితే దేశీయ సంస్థలకు అంతర్జాతీయ పోటీలో మరింత బలం చేకూరు తుంది. కొత్త స్టార్టప్స్ ఆవిర్భావానికి, అధిక విలువ కలిగిన ఉద్యోగాల సృష్టికి, పరిశోధన రంగం అభివృద్ధికి ఈ పరిణామం దోహదపడవచ్చు.

రాష్ట్ర అధికార పీఠంలో అంతర్గత యుద్ధం తారాస్థాయికి

సుమారు రూ.3,900 కోట్ల విలువైన సీఎమ్మార్ బకాయిలపై మంత్రి ప్రమేయం లేకుండానే విజిలెన్స్ దాడులు, అరెస్టులు సాగుతుండటమే ఇందుకు నిదర్శనంగా చెప్తున్నారు. నీటిపారుదల శాఖలో ఫైళ్లను కూడా ముఖ్యనేత కార్యాలయమే శాసిస్తున్నదనే చర్చ జోరందుకున్నది. దీంతో బాధ్యతలున్నా పెత్తనం లేని ఉత్త నేతగా మంత్రి మారారని ప్రచారం జరుగుతున్నది.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సీజన్లకు సంబంధించి ఏకంగా రూ.3,900 కోట్ల నుంచి రూ.6,000 కోట్ల పైచిలుకు విలువైన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎమ్మార్)బకాయిలు పేరుకుపోయాయి. వీటి రికవరీ కోసం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలకు చెందిన ప్రత్యేక కమాండోలను జతచేసినట్లు సమాచారం. సాధారణంగా ఇలాంటి నిర్ణయాల్లో సంబంధిత మంత్రి సూచనలు తీసుకోవడం ఆనవాయితీ. కానీ ఇకడ ఆయనకు తెలియకుండానే సీఎంవో స్థాయి ఆదేశాలతో, ఓ పోలీస్ ఉన్నతాధికారి నేతృత్వంలో దాడులు, అరెస్టుల పర్వం నడుస్తున్నదని ఆ శాఖ వర్గాలు చెప్తున్నాయి.గతంలో కీలక భద్రతా విభాగాల్లో పనిచేసిన సదరు పోలీస్ బాస్‌ను ఇకడ నియమించిన నాటినుంచే పగ్గాలు అప్పగించారని, మంత్రి పాత్రను నామమాత్రం చేసేశారని అంటున్నరు. ప్రధానంగా ఉమ్మడి నల్లగొండ పరిధిలోని మిల్లులపైనే విజిలెన్స్ బృందాలు గట్టిగా దృష్టి సారించినట్టు ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లా కోదాడ, కొమరబండ పరిసర ప్రాంతాల్లోని 9 మిల్లుల్లో రూ.239 కోట్ల వరకు, నల్గొండ జిల్లాలోని ప్రధాన మిల్లుల్లో రూ.80 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు నివేదికలు బయటకు వచ్చాయి.ఇందులో సదరు సీనియర్ నేతకు అత్యంత సన్నిహితులు, నియోజకవర్గ అనుచరులుగా ముద్రపడిన మిల్లర్ల వ్యాపారాలే ఎకువగా ఉన్నాయని చెప్పుకుంటున్నరు. వారిపై పీడీయాక్ట్, ఆస్తుల జప్తు, క్రిమినల్ కేసులు బనాయించేలా ఉన్నతస్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లినట్టు చెప్పుకొంటున్నారు. మిల్లర్ల అసోసియేషన్లతో సంప్రదింపులు జరిపి గడువులు ఇచ్చే ఆనవాయితీని పూర్తిగా పకనబెట్టి, నేరుగా పోలీసుల ద్వారా జైలుకు పంపించేలా చక్రం తిప్పుతున్నారు. తద్వారా మంత్రిని బదనాం చేసి రాజకీయంగా ఇరుకున పెట్టాలని ప్లాన్ చేసినట్టు సమాచారం.
విఫల మంత్రిగా నిలబెట్టే వ్యూహం
సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ లోపాలు, ఆయకట్టుకు నీరందక ఎదురవుతున్న తీవ్ర జలసంక్షోభం వంటి వైఫల్యాలన్నీ సదరు మంత్రి ఖాతాలోనే పడేలా పకా రాజకీయ వ్యూహం అమలవుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా , గోదావరి నదుల్లో రికార్డు స్థాయిలో వరదలు పోటెత్తినా, జలాలను ఒడిసిపట్టి తెలంగాణ ప్రాజెక్టులను నింపడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారనే విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే.

అజిత్ డోభాల్ వ్యూహంతో పాక్‌లో అస్థిరత..

భారత్‌పై పాక్ అణు సలహాదారు ఆరోపణలు..



భారత్‌పై పాకిస్థాన్ సీనియర్ అణు వ్యవహారాల సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమీల్ తీవ్ర ఆరోపణలు చేశారు. భారత్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌లో అస్థిరత సృష్టించేందుకు భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వ్యూహం రచించారని పేర్కొన్నారు. అంతేకాకుండా భారత్ అణు విధానంపైనా ప్రశ్నలు లేవనెత్తారు.లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్-ఎస్) నిర్వహించిన కార్యక్రమంలో అక్టోబర్ 13న మజర్ జమీల్ ప్రసంగించారు. దక్షిణాసియాలో అణు నిరోధక సామర్థ్యం, వ్యూహాత్మక స్థిరత్వంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి సంస్థలకు భారత్ మద్దతు ఇస్తోందని అన్నారు ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ అణ్వాయుధాలను మోసుకెళ్లగల బ్రహ్మోస్ క్షిపణులను ఉపయోగించిందని మజర్ జమీల్ ఆరోపించారు. సాంప్రదాయ ఆయుధాలతోపాటు అణు వార్‌హెడ్లను కూడా మోసుకెళ్లగల క్షిపణుల వినియోగం ప్రాంతీయ భద్రతకు ముప్పు కలిగిస్తుందని వాదించారు. అయితే ఈ ఆరోపణల్లో నిజం లేదని జాతీయ మీడియా పేర్కొంది.

బ్రహ్మోస్ క్షిపణి సాంప్రదాయ వార్‌హెడ్‌లనే మోసుకెళ్లగలదని, అది భారత అణ్వాయుధ దళాల కమాండ్ పరిధిలో లేదని స్పష్టం చేసింది ఆపరేషన్ సిందూర్ సమయంలో దక్షిణాసియా అణు విపత్తుకు చేరువైందని జమీల్ పేర్కొన్నారు పాకిస్థాన్ సంయమనం పాటించడం వల్లే పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఆయన వాదించారు. భారత్ అణు సామర్థ్యం, జలాంతర్గాముల నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులు, సముద్ర ఆధారిత అణు నిరోధక గస్తీ చర్యలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు ఇరు దేశాల మధ్య అపార్థాలు, తప్పుడు అంచనాలకు దారితీయవచ్చని అన్నారు. అణు విధానంపై భారత్ ప్రకటించిన 'నో ఫస్ట్ యూజ్' విధానం కేవలం దౌత్యపరమైన వ్యూహమని వ్యాఖ్యానించారు

ఢిల్లీ హైకోర్టులో సీజేపీ నేతలకు చుక్కెదురు.. పిటిషన్ వెనక్కి..



ఢిల్లీ, అక్టోబర్10: సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. తమ జ్యుడీషియల్ కస్టడీని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక అంశాలను ప్రస్తావించగా.. వారు తమ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సుబ్రమోనియం ప్రసాద్.. చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించారు. పూచీకత్తుల తిరస్కరణకు సంబంధించి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 414 కింద అప్పీల్ చేసుకునే అవకాశం ఉండగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద రిట్ పిటిషన్ దాఖలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.అలాగే, గతంలో ఇచ్చిన బాండ్లను ఈ ఇద్దరు నేతలు ఉల్లంఘించారనే అంశాన్ని హైకోర్టు న్యాయమూర్తి ప్రస్తావించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించబోమని గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించి, రెండోసారి నిరోధక చర్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఈజీ) కఠినంగా వ్యవహరించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కోర్టు లేవనెత్తిన ఈ సాంకేతిక, చట్టపరమైన అభ్యంతరాలు , ప్రశ్నల నేపథ్యంలో.. సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా తమ తరఫున దాఖలు చేసిన పిటిషన్‌ను స్వచ్ఛందంగా వెనక్కి తీసుకున్నారు.

ఒక్క గ్రాము యురేనియం కూడా మా దేశం నుంచి బయటికి వెళ్లదు : ఇరాన్



పశ్చిమాసియా లో ఘర్షణలు ముగించేలా పాకిస్థాన్ అమెరికా-ఇరాన్ మధ్య రాయబారం కొనసాగిస్తున్నది. అయితే సంధిపై ముందుకు వెళ్లే క్రమంలో తమ షరతులను పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫ్రుఎఆర్ఘిఅ ూతీఎఎ జష్ఠఅవట) ఆసిమ్ మునీర్ (ూంఅఎ వీబఅఅతీ) కు ఇరాన్ స్పష్టంగా తెలియజేసింది. తాము శుద్ధిచేసిన యురేనియాన్ని వేరే దేశానికి తరలించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది.శుద్ధి చేసిన యురేనియంలో ఒక్క గ్రాము కూడా ఇరాన్ నుంచి బయటకు వెళ్లదని ఇరాన్ జాతీయ భద్రతామండలి కార్యదర్శి మొహసెన్ రెజాయీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

తమకు నమ్మకం కుదిరేలా అమెరికా చర్యలు తీసుకునే వరకు ఎలాంటి చర్చలు ఉండవని పేర్కొన్నారు. ఇరాన్ విధించిన అన్ని షరతులను నెరవేర్చడంతోనే ఆ చర్చల ప్రక్రియ ప్రారంభం కావాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. మధ్యవర్తిత్వం కోసం ఇరాన్ వెళ్లిన జనరల్ మునీర్‌కు కూడా మొహసెన్ ఇదే విషయాన్ని స్పష్టంచేశారు.హర్మూజ్ జలసంధి విషయంలో ఎలాంటి గందరగోళ వైఖరి లేదని, అమెరికా తమ షరతులు అంగీకరించేంత వరకు హర్మూజ్ మూసే ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. గత హామీలను అమెరికా గౌరవించేవరకు కొత్తగా చర్చలు ఏమీ ఉండవని తేల్చిచెప్పారు.

స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాలు

.. ఎస్ఈసీ అత్యవసర భేటీ



అమరావతి, అక్టోబర్ 21: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఏడు జిల్లాల ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఆధారాలతోపాటు వాటిపై తీసుకున్న చర్యల గురించి ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు కాపీ వచ్చిన తరువాత మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా భావిస్తున్నట్లు తెలుస్తుంది.మరో వైపు ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌తో ఎస్ఈసీ చర్చించారు. ఏడు జిల్లాలోని 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల్లో తమను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకున్నారని అందువలన నామినేషన్ల గడువు పెంచాలంటూ సుప్రీంకోర్టును వైసీపీ ఆశ్రయించిన సంగతి తెలిసిందే.దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వైసీపీ చేసిన ఫిర్యాదులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అలాగే అక్టోబర్ 25వ తేదీన ఈ 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల నుంచి బరిలో దిగిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాల కలెక్టర్లతోపాటు ఎస్పీలతో ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా అత్యవసర సమావేశమయ్యారు.

ఏపీలో వైసీపీకి భారీ షాక్..



పాలకొల్లు, అక్టోబర్ 21: పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలో చింతపర్రు గ్రామానికి చెందిన సుమారు 200 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన పలువురు కీలక వైసీపీ నేతలు కూడా పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు.. సంక్షేమ పథకాలతో పాటు మంత్రి నిమ్మల రామానాయుడు పనితీరుపై విశ్వాసంతోనే తాము టీడీపీలో చేరినట్లు వారు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో ఆదరణ పొందుతున్నాయని టీడీపీ శ్రేణులు పేర్కొన్నాయి. వైసీపీ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు.. కీలక నాయకులు టీడీపీలో చేరడం నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఆత్మకూరులోనూ 60 కుటుంబాలు జంప్..

ఆత్మకూరు మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు.. ఆత్మకూరులోని టీడీపీ కార్యాలయంలో కూటమి అభ్యర్థులకు మంత్రి బీఫామ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటి ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. వైసీపీ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మంత్రి ఆనం వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు.

హైదరాబాద్‌లో దుర్గామాత నిమజ్జనాలు..

- నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, అక్టోబర్ 21: నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తున్నారు.పీపుల్స్ ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్స్ వద్ద విగ్రహాల నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి. విగ్రహం వద్ద ట్రాఫిక్‌ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి నిరాకరించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాల వాహనాలకు మాత్రమే అనుమతి కల్పిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్‌ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

వరంగల్‌లో రావణ వధ వేడుకల్లో పోలీసుల అత్యుత్సాహం.. తొక్కిసలాట



వరంగల్ నగరంలోని రంగలీల మైదానంలో నిర్వహించిన రావణ వధ కార్యక్రమం సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం చూపించారు. ఎంట్రీ పాసులు ఉన్నప్పటికీ ప్రేక్షకులను లోపలికి అనుమతించలేదు. లోపలికి వెళ్లేందుకు జనం ఒక్కసారిగా ప్రయత్నించడంతో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో స్వల్ప తొక్కిసలాట చోటుచేసుకుంది.ఈ ఘటనలో పలువురు మహిళలు, చిన్నారులకు గాయాలైనట్లు సమాచారం. కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులకు ఎంట్రీ పాసులు ఉన్నా అనుమతించకపోవడంపై అసహనం వ్యక్తమైంది.

పోలీసుల తీరుతో పాటు, భారీగా తరలివచ్చిన ప్రజలకు తగిన ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు, అధికారులు విఫలమయ్యారంటూ పలువురు మండిపడ్డారు. రావణ వధ కార్యక్రమం సందర్భంగా ఏర్పడిన ఈ పరిస్థితులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది

భారత్, అమెరికా మధ్య త్వరలో కొత్త ట్రేడ్ డీల్: డోనాల్డ్ ట్రంప్



న్యూయార్క్: కొత్త వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్, అమెరికా చాలా దగ్గరగా వచ్చినట్లు డోనాల్డ్ ట్రంప్(ణశీఱుశ్రీఽ ుతీబఎజూ) పేర్కొన్నారు. గతంలో కుదుర్చుకున్న ఒప్పందాల కన్నా ఇది భిన్నంగా ఉంటుందని అమెరికా అధ్యక్షుడు తెలిపారు. ఓవల్ ఆఫీసులో రిపోర్టర్లతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తమతో డీల్ కుదుర్చుకోవాలని భారత్‌కు ఉందని, మేం ఇక ఆ ఒప్పందం కుదుర్చుకుంటామని, ఆ అంశం చాలా దగ్గరపడిందన్నారు. ప్రస్తుతం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇండియాలో పర్యటిస్తున్న నేపథ్యంతో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై రూబియా దృష్టిపెట్టారు. వాణిజ్యం, ఇంధనం, టెక్నాలజీ, రక్షణ రంగాల్లోనూ రెండు దేశాలు సహకారం అందించుకోనున్నాయి. ఈ నెల మొదట్లో భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్.. అమెరికా ట్రేడ్ ప్రతినిధులను కలిశారు. జేమిసన్ గ్రీర్ అనే వ్యక్తిని ఆయన అమెరికాలో కలిసిన విషయం తెలిసిందే

. ద్వైపాక్షిక వాణిజ్యానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ తొలి దశ వివరాలపై ఫిబ్రవరిలోనే రెండు దేశాలు మాట్లాడుకున్నాయి. అయితే పన్నుల విధింపులో అమెరికా మార్పులు చేయడంతో మరోసారి వాణిజ్య డీల్‌పై చర్చలు చేపట్టాల్సి వచ్చింది.

మాధవరం ఎంపీటీసీ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా సోడే బాలరాజు నామినేషన్!

సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో బరిలోకి సీపీఎం అభ్యర్థి!

గిరిజనులు, నిర్వాసితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: పార్టీ నాయకులు!





కుక్కునూరు:

21:మాధవరం ఎంపీటీసీ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా సోడే బాలరాజు బుధవారం తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మాధవరం ప్రాంతంలో గిరిజనులు, నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలవడమే లక్ష్యంగా సోడే బాలరాజు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పన, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సీపీఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేందర్రావు, కాంగ్రెస్ నాయకులు వడ్డే రఘు, వర్స నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు షేక్ మహబూబ్ పాషా, షేక్ ఖాసిం, షేక్ వలి పాషా, సరియం హరినాథ్, సీపీఐ నాయకులు కురాకుల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి పోలీసుల ఫ్లాగ్ మార్చ్





కుక్కునూరు,

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాం తంగా, స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు కుక్కునూరు మండ లంలోని కివ్వాక, మారేడుబాక గ్రామాల్లో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు .

కుక్కునూరు మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో పాటు గతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉన్న నేపథ్యంలో, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు మరియు జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించి, ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.కుక్కునూరు, వేలేరుపాడు మండలాల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసు నిఘా, భద్రతా చర్యలు కొనసాగుతాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని కోరడమైనది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి.

కూటమి అభ్యర్థుల గెలుపుకు కూటమి నాయకులంతా కృషి చేయాలి.- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీనుగుమిల్లి :

కూటమి భాగస్వామ్య పార్టీల సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుట్టాయిగూడెం మండలం కొవ్వాడ లోని టీడీపీ మండలం అధ్యక్షుడు మొగపర్తి సాంబాబు నివాసంలో కూటమి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశమై అభ్యర్థుల ఎంపికపై చర్చించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూటమి బలాబలాలు, అభ్యర్థుల సామర్థ్యం, ప్రజల్లో ఉన్న ఆదరణ, గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేసే దిశగానాయకులతో కసరత్తు చేస్తున్నారుకూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, ఐక్యతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే ధ్యేయంగా పనిచేయాలని నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నేతలు ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, పోల్నాటి బాబ్జీ, కరాటం సాయి,గెడ్డమనగు రవికు మార్,పారేపల్లి రామారావు,శీలం వెంకటేశ్వం రావు,మెట్ట బుచ్చిరాజు,నాయుడు రామకృష్ణ గౌడ్,మొగపర్తి సోంబాబు,జయవరపు శ్రీ రామ్ మూర్తి, బొల్లిన నిర్మలా కిషోర్, చాట్రాతీ యుగంధర్ మిగిలిన వారు పాల్గొన్నారు.

చిరుప్రాయంలోనే అద్భుత ప్రజ్ఞ..

- **చిన్నారి చిత్రకళా ప్రతిభ కు ప్రశంసలు**
- **కళ్ళకు కట్టిన ఐదో తరగతి విద్యార్థిని శివాని!**
- **దేవీ నవరాత్రుల పవిత్ర వేళ.. ఆ జగన్మాత దివ్య రూపాలను తన లేలేత చేతులతో కాగితంపై ఆవిష్కరించి అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది ఓ చిన్నారి. పై ప్రత్యేక కథనం**



గండేపల్లి, : గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వల్లభశెట్టి శివాని తన సృజనాత్మకతకు పదునుపెట్టి, అమ్మవారి తొమ్మిది అవతారాలను అద్భుతమైన చిత్రలేఖనాలుగా మలిచింది. ఎర్రవరం శ్రీ సూర్య పాఠశాలలో శివాని ఐదో తరగతి చదువుతుంది. ఇటీవల నవరాత్రులు ప్రారంభమైన నాటి నుంచి ప్రతిరోజూ ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి విభిన్న రూపాలను అద్భుతంగా చిత్రీకరించింది. శ్రీ బాలా త్రిపుర సుందరి, గాయత్రీ దేవి, అన్నపూర్ణా దేవి, మహా చండి, లలితా త్రిపుర సుందరి, సరస్వతి దేవి, మహాలక్ష్మి, కనకదుర్గ మాత తదితర తొమ్మిది రూపాలను తూచా తప్పకుండా, కన్నులపండువగా గీసి చూపరులను ఆకట్టుకుంది. చిన్న వయసులోనే అమ్మవారిపై ఉన్న భక్తిని, చిత్రలేఖనంపై తనకున్న మక్కువను చాటుకున్న శివాని ప్రతిభ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. చిన్నారి ప్రతిభను గుర్తించి అభినందించిన శ్రీ సూర్య పాఠశాల కరస్పాండెంట్ వీరబాబు, ఉపాధ్యాయ బృందం ఆమెను ప్రత్యేకంగా సత్కరించి ప్రోత్సహించారు. తోటి విద్యార్థులు సైతం శివానిని అభినందించారు. భవిష్యత్తులో శివాని చిత్రలేఖన రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరెన్నో అద్భుతమైన చిత్రాలు గీయాలని గ్రామస్థులు, శ్రేయోభిలాషులు మనసారా ఆకాంక్షించారు.

మంగాపురం లో సంత్ సేవాలాల్ మేరమ్మ యాడి ప్రతిష్ట

- బోనాలు ఎత్తిన మహిళలు...అందరిని అభినందించిన -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి మండలం లోని మంగాపు రంతండా లో నూతనంగా నిర్మించిన సంత్ సేవాలాల్ మరియు మేరమ్మ యాడి గుడి ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పాల్గొన్నారు. దేవాల యంలో ప్రత్యేక . పూజలు నిర్వహిం చారు. గ్రామస్తులతో ఆపాయ్యంగా పలకరించారు. సేవాలాల్,మేరమ్మ పండగలో బోనాలు ఎత్తిన మహిళలను అభినందించారు.అందరని చల్లగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు,దుర్గారెడ్డి, జెర్రిపోతుల అంజని,బోయిన వేణు,కడియాల నరేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

దసరా ఉత్సవంలో ఉద్రిక్తతం...!

బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య డిజే వార్ - కవ్వింపు చర్యలకు పాల్పడ్డ ఇరువర్గాలు





నేలకొండపల్లి

దసరా ఉత్సవం రాజకీయ నాయకుల సవాల్...ప్రతి సవాల్ గా మారింది...అరుపుల కేకల మధ్య డిజే వార్ పై ఇరుపార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు .పోలీసుల రాకతో ఉద్రిక్తతగా మారింది.ఓ దశలో పోలీసుల ఆదేశాలను ఖాతరు చేయకుండా.. .వారితో వాగ్వివాదం కు దిగటంతో పాటు పోలీసుల వైపు దూసుకొచ్చారు.నేలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం దసరా ఉత్సవం పోరువేట లో రాజకీయ పార్టీల నాయకులు రాజకీయం చేశారు.కాంగ్రెస్-బీఆర్ఎస్ నాయకులు పోటీలు పడి డిజేలు ఏర్పాటు చేశారు.

ఈ క్రమంలో పార్టీలకు చెందిన డిజేలు ఆయా పార్టీలకు చెందినపాటలతో కార్యకర్తలు నృత్యాలు చేస్తున్నారు.ప్రధాన సెంటర్ లో ఇరవర్గాలు వారు తారసపడ్డారు.దీంతో రెండు డిజేలు ఎవరూ కూడ తగ్గేది లేదని డిజే సౌండ్ లతో సెంటర్ ను అదరగొట్టారు.ఇరు పార్టీల వారు సవాల్...ప్రతి సవాల్ గా మారింది.డిజేలతో ర్యాలీలు నిర్వహించారు.దసరా మహోత్సవం ను తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఇబ్బందికరంగా మారింది.చాలా వరకు భక్తులు వెనుతిరిగారు.కాగా పోలీసులు జోక్యం చేసుకుని పార్టీలకు చెందిన డిజేలను ఆపాలని ఆదేశించారు. అయినప్పటీకీ ఖాతారు చేయకుండా నిర్వహాకులు ఇష్టానుసారంగా వ్యవహరించారు.దీంతో నేలకొండపల్లి ఎస్సైపి.శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ కు చెందిన డిజే ను తీసుకెళ్తుండుగా...అడ్డు తగిలారు.పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పోలీసులను నిలదీశారు.

ఒక పక్క కాంగ్రెస్,మరో పక్క బీఆర్ఎస్ ల పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఘటనా స్థలం కు చేరుకోవటంతో ఉద్రిక్తత నెలకొంది.నేలకొండపల్లి ఉత్సవం వద్ద ఏం జరుగుతుందోనని టెన్షన్...టెన్షన్ వాతావరణం నెలకొంది.ప్రతీ ఏటా అత్యంత వైభవంగా కొనసాగే దసరా ఉత్సవం ఈ ఏడాది ఉత్సవంలో రాజకీయ వివాదం తో భక్తులు నిరాశకు గురై రాజకీయం పై మండిపడ్డారు.

డిప్యూటీ సీఎం భట్టి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు



నేలకొండపల్లి

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.మంగళవారం సూర్యాపేట జిల్లా,కోదాడ నుంచి ముదిగొండ మండలం లోని వెంకటాపురం కు వస్తున్న భట్టిని స్థానిక కాంగ్రెస్ నాయకులు పైనంపల్లి టోల్ గేట్ వద్ద ఆపారు. పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని,మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, సోమనబోయిన సాయినవీన్, చారీ తదితరులు పాల్గొన్నారు

అత్యంత వైభవంగా దసరా వేడుకలు

పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



నేలకొండపల్లి మండల కేంద్రంలో దసరా ఉత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు.శ్రీ వెంకటేశ్వ రస్వామి దేవాలయం, ఉత్తరేశ్వరస్వామి,శ్రీ భీమేశ్వరస్వామి,రామదాసు ధ్యాన మందిరం,శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం నుంచి ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రధాన సెంటర్ లలో ఊరేగింపు నిర్వహించారు.దసరా ఉత్సవం లోని దసరా సేవ,పారువేట, శమీపూజ లను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.దేవాలయాలు తెల్లవారు జామునుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,దసరా ఉత్సవం కు పెద్ద సంఖ్యలో తరలిరావటంతో శమీపూజ వద్ద సందడి గా ఉంది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,మైశా శంకర్,జెర్రిపోతుల అంజని,కడియాల నరేష్. జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నవీన్,వంగవీటి నాగేశ్వరరావు,మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లిలో ఘనంగా దసరా వేడుకలు

దశాబ్దాల సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న బూర్ల వంశస్థులు
బూర్ల పెద్ద కొమురయ్య ఆధ్వర్యంలో బేతాళ స్వామికి ప్రత్యేక పూజలు
శమీ పూజలో పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 21
స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలో విజయదశమి వేడుకలు సంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ బొడ్రాయి వద్ద వెలసిన బేతాళ స్వామి ఆలయంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న బూర్ల వంశస్థుల ఆనవాయితీ ప్రకారం బూర్ల పెద్ద కొమురయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో పాల్గొని దసరా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా బేతాళ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా శమీ పూజ నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పరస్పరం జమ్మి ఆకులను పంచుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పెద్దల ఆశీర్వాదాలు తీసుకుని సంప్రదాయాలను కొనసాగించారు.దశాబ్దాలుగా తమ పూర్వీకులు పాటిస్తున్న ఆచారాలను నేటి తరానికి అందించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు బూర్ల వంశస్థులు తెలిపారు. గ్రామంలో శాంతి, సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు ఇటువంటి సంప్రదాయ వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా దసరా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల పెద్దలు, యువత, మహిళలు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి రూ.1.21 లక్షల విరాళం

సింగూర్‌లో ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.లక్ష అందజేత
లక్ష్మీదేవి ఆలయానికి మరో రూ.21 వేల విరాళం
దాత మంగలి విష్ణును అభినందించిన సర్పంచ్ నందికంటి శ్రీనివాస్



సంగారెడ్డి, అక్టోబర్ 17
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూర్ గ్రామంలో ఆలయాల అభివృద్ధికి గ్రామానికి చెందిన మంగలి విష్ణు ఉదారంగా విరాళం అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజ నేయ స్వామి ఆలయానికి రూ.లక్ష, లక్ష్మీదేవి ఆలయానికి రూ.21 వేలు కలిపి మొత్తం రూ.1.21 లక్షలను విరాళంగా అందించారు. స్వర్గీయ మంగలి నర్సింలు కుమారుడైన విష్ణు దాతృత్వాన్ని గ్రామ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దైవకార్యాల్లో భాగస్వాములై ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. మంగలి విష్ణు చూపిన దాతృత్వం, ఆధ్యాత్మిక సేవాభావం గ్రామస్తులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు భక్తి, ధర్మం, సేవాభావాలను చాటిచెప్పే ఆలయ నిర్మాణ కార్యక్రమాల్లో ఆయన సహకారం చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు.ఆంజనేయ స్వామి ఆశీస్సులతో విష్ణు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి దాతలు, గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


దసరా పండగ పురస్కరించుకొని రోజున శమీ పూజ నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు.



గోవిందరావుపేట, అక్టోబర్ 20 దసరా పండుగ పురస్కరించుకొని మంగళవారం ప సర శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మ శీ విశ్వబ్రాహ్మణులు సెమీ పూజ నిర్వహించడం జరిగింది శమీ పూజ విధానందసరా (విజయదశమి) రోజున శని పూజ ప్రత్యేకంగా చేయరు, కానీ దసరా రోజున శమీ వృక్షం (జమ్మి చెట్టు) పూజ చేస్తారు. సాధారణంగా శని పూజను శనివారం నిర్వహిస్తారు, విధానందసరా రోజు శమీ పూజ (జమ్మి చెట్టు పూజ) విధానం:సమయం: దసరా రోజు సాయంత్రం లేదా విజయ ముహూర్త సమయంలో జమ్మి చెట్టు వద్దకు వెళ్లాలి.స్థలం శుభ్రత: ముందుగా చెట్టు చుట్టూ ఉన్న నేలను శుభ్రం చేసి ముగ్గులు పెట్టాలి. పూజా ద్రవ్యాలు: పసుపు, కుంకుమ, అక్షతలు, పూలు, ధూపం, దీపం మరియు నైవేద్యం సిద్ధం చేసుకోవాలి. పూజ విధానం: జమ్మి చెట్టు మొదట నీటిని సమర్పించి, పసుపు-కుంకుమ, అక్షతలు మరియు పూలతో పూజించాలి. ఆ తర్వాత దీపం వెలిగించి నైవేద్యం సమర్పించాలి.
పౌరాణిక ప్రాముఖ్యత: పాండవులు తమ అజ్ఞాతవాసం ముగిశాక జమ్మి చెట్టుపై దాచిన ఆయుధాలను విజయదశమి నాడు తీసుకున్నారని, అందుకే ఈ పూజ విజయానికి ప్రతీకగా చేస్తారు.
సాధారణంగా శనివారం రోజు శని పూజ విధానం: స్నానం, మరియుదీక్ష: శనివారం ఉదయాన్నే తలస్నానం చేసి శుచిగా ఉండాలి.గణపతి పూజ: పూజ ప్రారంభంలో విఘ్నేశ్వరుడికి నమస్కరించి పూజ మొదలుపెట్టాలిఅభిషేకం / నైవేద్యం: శనిదేవునికి లేదా శని విగ్రహానికి ఆవనూనె, నల్ల నువ్వులు సమర్పించాలి.మంత్ర జపం: "ఓం శం శనైశ్చరాయ నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శమీ పూజ నిర్వహించడం జరిగింది,
ఈ కార్యక్రమంలో అర్చకులు గోపాల పురం సాయి తేజ, తుంగతుర్తి రాము, చేగ్గొజు రవీంద్ర చారి, సదానందం, బత్తోజు బ్రహ్మశీ, వెంకటాచారి, కీర్తి రవి, జీవంజి జనార్ధన్, మంచోజు బ్రహ్మచారి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటా

- **పేదలు నివసిస్తున్న భూములపై పెద్దల కన్ను పడింది**
- **అర్హులైన గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించాలి: మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**



హన్మకొండ,అక్టోబర్ 21
వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పేదల జీవనాధారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. వైఎస్సార్ నగర్‌లో పేదలు నివసిస్తున్న భూములపై కొందరు పెద్దల కన్ను పడిందని, అక్కడి స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గుడిసెవాసులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు బుధవారం హనుమకొండలోని వడ్డేఎల్లిలో ఉన్న తన నివాసంలో వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు దాస్యం వినయ్ భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కొందరు కాంగ్రెస్ నాయకులు తమను బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ, తమకు న్యాయం చేయాలని కోరుతూ లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందజేశారు.

పేదల భూములపై పెద్దల కన్ను..

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. వైఎస్సార్ నగర్‌లో పేదలు నివాసముంటున్న భూములపై కొందరు పెద్దలు కన్నేశారని ఆరోపించారు. సీలింగ్ యాక్ట్ పరిధిలో ఉన్న భూముల్లో నిర్మాణాలు జరిగాయని, గతంలో అనుమతులు లేని కొన్ని నిర్మాణాలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనుమతులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిర్మాణాల అనుమతుల విషయంలో అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గుడిసెవాసులను బెదిరిస్తే సహించేది లేదు..

పేదలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి, వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని వినయ్ భాస్కర్ విమర్శించారు. వైఎస్సార్ నగర్ గుడిసెవాసులను కొందరు బెదిరిస్తూ, వారు నివసిస్తున్న స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిరుపేదలను భయపెట్టి వారి నివాసాలను ఖాళీ చేయించాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.

పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించాలి..

వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్న అర్హులైన గుడిసెవాసులందరికీ ప్రభుత్వం తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. వారికి అదే ప్రాంతంలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. నిరుపేదలకు నివాస భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. పేద ప్రజల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.
వైఎస్సార్ నగర్ గుడిసెవాసుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తాము విశ్రమించబోమని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ కాలనీవాసులు, మహిళలు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- **అమరుల సేవలు పోలీసు శాఖకు స్ఫూర్తిదాయకం: ఎస్పీ పరితోష్ పంకజ్**
- **అమరవీరులకు ఘన నివాళులర్పించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ**
- **సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు పోలీసు అమరుల సేవలను స్మరించుకున్న అధికారులు**
- **దేశవ్యాప్తంగా ఏడాదిలో 154 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులు**

సంగారెడ్డి, అక్టోబర్ 21
ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా నివాళులర్పించారు.

మరుల సేవలు మరువలేనివి: కలెక్టర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల సేవలు వెలకట్టలేనివన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ జంగయ్య, సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎల్లయ్య, జిన్నారం పోలీస్ స్టేషన్ సత్యనారాయణ, కంగ్టి పోలీస్ స్టేషన్ సురేష్ విధి నిర్వహణలో చేసిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగాలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా 154 మంది పోలీసుల వీరమరణం

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా బలగాల దాడిలో పది మంది భారత పోలీసు సిబ్బంది వీరమరణం పొందిన ఘటనకు గుర్తుగా ఏటా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది అమరులయ్యారని, వీరిలో తెలంగాణకు చెందిన నలుగురు ఉన్నారని వెల్లడించారు. గతంలో తెలంగాణ ప్రాంతంలో నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో ఎంతోమంది పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు.





ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యం

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల రక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతోపాటు పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని కల్పించేందుకు కృషి చేయాలన్నారు.

అక్టోబర్ 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నుంచి అక్టోబర్ 31న నిర్వహించే సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం వరకు ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేసే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీసు--ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి



హనుమకొండ, ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి ఎద్దడి, విద్యుత్ కొరత ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం ఉందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ వినియోగంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తూ చర్యలు చేపడుతున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొనే వాతావరణ పరిస్థితుల ప్రభావం విద్యుత్ సరఫరాపై పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ నీటిని వృథా చేయకుండా వినియోగించాలని, అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించారు.

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన అవసరమని, ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ పొదుపును సామాజిక బాధ్యతగా భావించి ఆచరించాలని పిలుపునిచ్చారు.

హనుమకొండలో ఘనంగా దసరా వేడుకలు..

విజయదశమి సందర్భంగా మంగళవారం హనుమకొండలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయినికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ బాణాన్ని బహుకరించారు. కార్యక్రమంలో విజయదశమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రావుల సుదర్శన్, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎనుగుల రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మడకశిరలో జనసేనకు కొత్త ఊపు

- రాధాకృష్ణ నాయకత్వానికి ప్రశంసలు
- జనసేనలో నూతనోత్సాహం
- శారద విజయమే జనసేన లక్ష్యం
- 24 గంటల్లో కీలక పరిణామాలు
- మడకశిరలో జనసేన జోష్



మడకశిర, :మాట ఇస్తే వెనక్కి తగ్గకుండా, అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని జనసేన పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. “నో వే” అంటూ అసాధ్యమని భావించిన పరిస్థితుల్లోనూ తన కార్యాచరణతో ముందుకు సాగిన రాధాకృష్ణ నాయకత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నాయి.కేవలం 24 గంటల వ్యవధిలోనే నియోజకవర్గ రాజకీయ సమీకరణాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేలా చేపట్టిన ప్రయత్నాలు జనసేన నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని కలిగించాయని పార్టీ మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయాల్లో మాటలకంటే కార్యాచరణకే ప్రాధాన్యత ఉంటుందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ద్వారా ప్రజల్లోనూ, పార్టీ శ్రేణుల్లోనూ విశ్వాసాన్ని పెంపొందించవచ్చని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాధాకృష్ణ చేపట్టిన కార్యాచరణను అభినందిస్తూ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్తు రాజకీయ లక్ష్యాల సాధన కోసం సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

శారద విజయమే లక్ష్యంగా జనసేన శ్రేణుల ఆకాంక్ష

రాబోయే మడకశిర మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున చైర్‌పర్సన్ అభ్యర్థిగా శారద పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆమె విజయంపై పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నారు. మడకశిర మున్సిపాలిటీలో జనసేన పార్టీకి ప్రజల మద్దతు పెంపొందించడంతో పాటు, పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని పార్టీ మద్దతుదారులు పేర్కొంటున్నారు. శారద విజయం సాధిస్తే మడకశిర మున్సిపాలిటీలో ప్రజాసేవకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత, సమన్వయం, నిరంతర ప్రజాసంబంధాలు కీలకమని అభిప్రాయపడుతున్నారు.

ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యం..

గ్రాప్-1 ఆంక్షలు అమలు

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీతోపాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) పరిధిలో గ్రాప్ 1 (గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్) ఆంక్షల్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఇప్పటికీ ఢిల్లీలో వాయు కాలుష్య నాణ్యత పూర్ కేటగిరిలో ఉంది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 223గా నమోదైంది.వాయు కాలుష్యం పెరగడం, ప్రజలు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రాప్ 1 ఆంక్షల్ని అమలు చేయాలని ఢిల్లీ పర్యవరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. దీని ప్రకారం ప్రజలు వాయు కాలుష్యానికి కారణమయ్యే కొన్ని చర్యల్ని ఆపేయాల్సి ఉంటుంది. గ్రాప్ 1 ప్రకారం.. ఢిల్లీలోని రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతర చోట్లా ఎక్కడా వంట కోసం బొగ్గును వాడకూడదు. డీజిల్ జనరేటర్లను కూడా అత్యవసర పరిస్థితుల్లో తప్ప వాడరాదు.మరోవైపు ఢిల్లీలో ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. ఇది సగటు కంటే తక్కువ. సీపీసీబీ డాటా ప్రకారం.. ఏక్యూఐ 0 నుంచి 50 వరకు ఉండొచ్చు. దీన్ని గుడ్ కేటగిరిగా చెబుతారు. ఆ తర్వాత 51-100 వరకు ఉంటే శాటిస్ఫ్యాక్టరీగా, 101-200 ఉంటే మోడరేట్, 201-300 ఉంటే పూర్, 301-400 ఉంటే వెరీ పూర్, 401-500 ఉంటే సీవియర్ (అత్యంత ప్రమాదకరస్తాయి)గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీ పరిధిలో పూర్ కేటగిరిలో వాయు కాలుష్యం ఉంది. ఇలాంటప్పుడు గ్రాప్-1 ఆంక్షల్ని అమలు చేస్తారు.దీనివల్ల గాలిలోకి దుమ్ము, ధూళి, కాలుష్యం తక్కువగా వెలువడుతుంది. రోడ్డుపై వాహనాలు వెలువడుతున్నప్పుడు డస్ట్ రాదు. వివిధ నిర్మాణాలు, కూల్చివేతల సందర్భంగా కూడా దుమ్ము, ధూళి




వెలువడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారులు తనిఖీలు చేపడుతారు. చెత్త, ఆకులు, ఇతర వ్యర్థాల్ని బహిరంగంగా కాల్చకూడదు. కలప, బొగ్గు కాల్చకూడదు. డీజిల్ జనరేటర్లు ఎమర్జెన్సీలో మాత్రమే వాడాలి. అత్యంత వాయు కాలుష్యం వెదజల్లే వాహనాల్ని కూడా నిషేధిస్తారు. పరిశ్రమల నుంచి కూడా కాలుష్యం వెలువడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎక్కువ ఈఎంఐ కట్టడమా?.. కాల వ్యవధి పెంచుకోవమా?..

ఆర్‌బీఐ వడ్డీరేటు పెంచిన తరువాత ఏది బెటర్

అక్టోబర్ 7న ఆర్‌బీఐ రెపో రేటు 0.25% మేర పెంచింది. 2023 తరువాత రెపోరేటును పెంచడం ఇదే మొదటిసారి. ఫ్లోటింగ్ వడ్డీరేటు నిబందన కింద లోన్ తీసుకున్న రుణగ్రహీతలకు దీని ప్రభావం వెంటనే కనిపిస్తుంది. ఈ వడ్డీభారాన్ని బ్యాంకులు రెండు రకాలుగా విధిస్తుంటాయి. నెలవారి జువీ× పెంచడం, లోన్ కాలవ్యవధిని పెంచడం. మరి ఈ రెండింటిలో దేన్ని ఎంచుకుంటే రుణగ్రహీతలకు ఎక్కువ మేలు జరుగుతుంది అనేది ఇప్పుడు చూద్దాం.ఉదాహరణకు ఒక వ్యక్తి హోమ్ లోన్ 20 సంవత్సరాలకుగాను 8% వడ్డీ రేటుతో నెలకు సుమారు రూ. 41,822 జువీ× కడుతున్నాడు అనుకుందాం. ఇప్పుడు ఆర్‌బీఐ వడ్డీ రేటు 0.25% పెరిగి 8.25% అయింది. లోన్ తీసుకున్న వ్యక్తి కొంచెం ఆర్థికంగా భారం అయినా సరే అనుకుని ఎక్కువ జువీ× చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నాడు అనుకుందాం. అప్పుడు అతని జువీ× నెలకు రూ. 41,822 నుంచి రూ. 42,600కి పెరుగుతుంది. అంటే నెలకు అదనంగా 780 రూపాయలు



చెల్లించాలి. 20 ఏళ్లకు(240నెలలు) 1,87,200 రూపాయలు అదనంగా చెల్లించాలి.

ఒకవేళ అతను నెలనెల ఆర్థికంగా భారం అనుకుని (రెండో ఆప్షన్) లోన్ కాలవ్యవధి పెంచుకుందాం అనకుంటే... ముందుగా ఉన్న 20 సంవత్సరాల లోన్ కాలవ్యవధి కాస్త 21 సంవత్సరాలకు పెరుగుతుంది. అంటే.. 240 నెలల నుంచి 252 నెలలకు పెరుగుతుంది. రూ. 41,822 చొప్పున అదనంగా 12 నెలలు ఈఎంఐ కట్టాల్సి వస్తుంది. సుమారుగ రూ. 5 లక్షలకు పైగా అవుతుంది.

లోన్ కాలవ్యవధి పెంచుకుంటే ఈఎంఐ ద్వారా చెల్లించేదానికంటే 3లక్షల రూపాయలు ఎక్కువ కట్టాల్సి వస్తుంది. అంటే..

ఇక్కడ ఎక్కువ ఆప్షన్ ఎంచుకోవడమే రుణగ్రహీతకు లాభం చేకూరుతుంది.

ఎస్బీఐపై సైబర్ దాడి.. డాటా లీక్..

ఖాతాదారులు ఏం చేయాలంటే

ఎస్బీఐ ఖాతాదారులపై సైబర్ దాడి జరింది. ఈ విషయన్ని ఎస్బీఐ వెల్లడించింది. డార్క్ వెబ్‌లో 3,897 మంది కస్టమర్ల ఖాతాలు హ్యాక్ అయినట్లు కంపెనీ తెలిపింది. దీంతో ఎస్బీఐ కస్టమర్ల ఖాతాదారుల అకౌంట్ల భద్రతపై, జరిగే ఆర్థిక నష్టంపై ఆందోళన వ్యక్తమవుతోంది. అక్టోబర్ 21, బుధవారం ఈ విషయాన్ని ఎస్బీఐ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలిపింది. డార్క్ వెబ్‌లో అందుబాటులో ఉన్న 3.75 లక్షల రికార్డులు పరిశీలించిన అనంతరం 3,897 మంది ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం లీకైనట్లు వెల్లడించింది.

కస్టమర్ల పేర్లు, జెండర్, మొబైల్ నెంబర్లు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ వంటి సమాచారం అంతా డార్క్‌వెబ్‌లో ఉంది. అంతేకాదు.. కస్టమర్ల బ్రాంచ్, సీఐఎఫ్, ఐడీ, మెటాడాటా, లోన్ వివరాలన్నీ డార్క్‌వెబ్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ డాటా లీకేజీ గురించి థ్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రొవైడర్, సెర్ట్-ఇన్ సమాచారం అందించినట్లు ఎస్బీఐ తెలిపింది. ఈ డాటా లీకేజీ సమాచారంతో ఇన్సిడెంట్ రెస్పాన్స్ ప్రొసీజర్‌ను సంస్థ యాక్టివేట్ చేసింది. దీనిపై విచారణ కూడా జరుగుతోంది. అయితే, ఈ సైబర్ దాడి వల్ల బ్యాంక్ ఆర్థిక లావాదేవీలపై, వ్యాపార నిర్వహణ, ఆర్థిక అంశాలపై ఎలాంటి ప్రభావం ఉండదని ఎస్బీఐ వివరించింది. అలాగే, డాటా లీక్ అయిన కస్టమర్ల ట్రాన్సాక్షన్స్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించుకోవచ్చని హామీ ఇచ్చింది. ఇక, ఎలాంటి డాటా లీక్ అయిందన్నది నిర్ధరించడానికి పూర్తిస్థాయి సమగ్ర విచారణ అవసరమని ఎస్బీఐ తెలిపింది. ఈ




డాటా లీక్ అయినంత మాత్రాన ప్రతి ఖాతా హ్యాక్ అయినట్లు కాదని సంస్థ వెల్లడించింది. అందువల్ల ఖాతాదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సంస్థ వివరించింది. ప్రస్తుతం లీక్ అయిన డాటా ప్రకారం.. హ్యాకర్లు.. ఆ డాటా ఆధారంగా కస్టమర్లకు బ్యాంకు సిబ్బంది లాగా కాల్ చేసి, వేధించడం చేయవచ్చు. ఎందుకంటే కస్టమర్లకు సంబంధించిన పూర్తి సమాచారం వారి వద్ద ఉంటుంది కాబట్టి.

కస్టమర్లు ఏం చేయాలి..

ఇక, యూజర్లు ఇలాంటి డేటా లీక్ కాకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉండాలి. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లు ఎవరితో షేర్ చేసుకోకూడదు. ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించిన అలర్ట్స్ ఎనేబుల్ చేసుకోవాలి.

దీనివల్ల ప్రతి లావాదేవీకి సంబంధించిన సమాచారం అందు తుంది. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్స్ చేయాలంటే ఎస్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే వాడాలి. తెలియని వారు బ్యాంకు పేరుతో పంపే వాటిని క్లిక్ చేయొద్దు. లోన్ అకౌంట్లు, క్రెడిట్ కార్డు ఎంక్వైరీలపై అప్రమత్తంగా ఉండాలి.

బయోమెట్రిక్ లాక్ చేసుకోవాలి. అనుమానిత కాల్స్, మెసేజ్‌లపై ఫిర్యాదు చేయాలి.



బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ..

బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం ఎఫ్‌డీఐకి (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) అనుమతిస్తూ చట్టానికి చేసిన మార్పులను కేంద్రం తాజాగా నోటిఫై చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఎల్ఐసీలో మాత్రం ఈ తరహా పెట్టుబడులు 20 శాతానికి పరిమితమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. దీంతో, విదేశీ పెట్టుబడి దారులు భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీల్లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఈ పెట్టుబడులకు ఐఆర్‌డీఏ అనుమతులు అవసరమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో తెలిపింది.

బీమా కంపెనీల్లో ఆటోమేటిక్ రూట్‌లో విదేశీ పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ పార్లమెంటు గతేడాది కొత్త బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. సబ్కా బీమా సబ్కీ రక్షా బిల్లు పేరిట ఇన్సూరెన్స్ చట్టంలో సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో ఇన్సూరెన్స్ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. దేశ నలుమూలలకూ ఇన్సూరెన్స్ సేవలు విస్తరిస్తాయని చెప్పారు.

అప్పటికే విదేశీ పెట్టుబడులకు మార్గాలు ఉన్నప్పటికీ చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని కూడా ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. వివిధ కారణాలతో భారత్‌లో భాగస్వామ్య కంపెనీలు లభించక మిన్నకుండిపోయిన విదేశీ కంపెనీలు దేశంలోకి వస్తాయని చెప్పారు. ఇది అంతిమంగా వినియోగదారులకు లాభం చేకూరుస్తుందని మంత్రి అన్నారు. ఈ రంగంలో పోటీ పెరిగి యూజర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చమురు చుర్రు.. సూచీలు బేజారు



ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం మళ్లీ నష్టాల్లో పయనించాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు 2022 నాటి గరిష్ఠ స్థాయి 125 డాలర్లకు చేరడం, అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ట్రెండ్, విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ ఇందుకు కారణమయ్యాయి. ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,237.5 పాయింట్ల వరకు పతనమై 76,258.86 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి మార్కెట్ మళ్లీ కోలుకుంది. దాంతో సూచీ 582.86 పాయింట్ల నష్టంతో 76,913.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 180.10 పాయింట్లు కోల్పోయి 23,997.55 వద్ద స్థిరపడింది. బీఎ?సఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.5.33 లక్షల కోట్లు తగ్గి రూ.463.29 లక్షల కోట్లకు (4.86 లక్షల కోట్ల డాలర్లు) జారుకుంది.

పసిడి పెరిగే.. వెండి తగ్గే: దేశీయంగా విలువైన లోహాలు మిశ్రమ ట్రెండ్‌ను కనబరిచాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర రూ.2,000 పెరిగి రూ.1,54,800కు చేరుకుంది. కిలో వెండి మాత్రం రూ.1,800 తగ్గుదలతో రూ.2,42,700కు జారుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒకదశలో 4,635.52 డాలర్లు, సిల్వర్ 73.69 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

నేడు మార్కెట్లకు సెలవు: మహారాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మే 1న (శుక్రవారం) స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎ?సఈ, ఎన్ఎ?సఈతో పాటు ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లకు సెలవు. మార్కెట్లు మళ్లీ సోమవారం (4వ తేదీ) యథావిధిగా పనిచేస్తాయి.

పెరిగిన వెండి, బంగారం ధరలు.. ఈ రోజు ఎంతంటే..



పసిడి ప్రియులకు ఊరట కలిగించేలా నిన్న (శుక్రవారం) బంగారం ధరలు తగ్గిన సంగతి తెలిసిందే. నిన్న(శుక్రవారం) హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,50,600 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,38,050 రూపాయల వద్ద..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,12,950 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. ఈ రోజు బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 330 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 300 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 250 రూపాయలు పెరిగింది.

టీడీపీ సీనియర్ నేత వల్లభనేని బాబురావు కన్నుమూత

గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,50,930 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,38,350 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,13,200 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

వెండి ధరలు..

బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు పెరుగుతూపోతున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి 25,500 రూపాయల వద్ద.. కేజీ వెండి 2,55,000 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. ఈ రోజు వెండి ధరలు పెరిగాయి. 100 గ్రాములపై 1000 రూపాయలు పెరిగింది. కేజీపై 10 వేల రూపాయలు పెరిగింది. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి 26,500 రూపాయల వద్ద..

కేజీ వెండి 2,65,000 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

రెండు వారాల పాటు మైదాను తినడం మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే



మైదా మనకు తెలియకుండానే రోజువారీ ఆహారంలో భాగమైపోయిన పదార్థం. బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, కేకులు, పేస్ట్రీలు వంటి అనేక వంటకాలలో దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రుచిగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు తక్కువగా ఉండటం, జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో, ఆరోగ్య నిపుణులు దీనిని పరిమితం చేయాలని సూచిస్తున్నారు. అందుకే కొందరు కొంతకాలం మైదాను పూర్తిగా మానేసి శరీరంలో వచ్చే మార్పులను గమనిస్తున్నారు. కేవలం రెండు వారాల పాటు మైదా తీసుకోకుండా ఉంటే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణ వ్యవస్థకు..మైదాను ఆహారం నుంచి తొలగించడంతో జీర్ణక్రియలో మెరుగుదల కనిపిస్తుంది. ఫైబర్ లేని మైదా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. దానికి బదులుగా సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఉబ్బరం తగ్గి, పొట్ట తేలికగా అనిపిస్తుంది. అలాగే శక్తి స్థాయిలు స్థిరంగా మారుతాయి. మైదాతో తయారైన పదార్థాలు రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, వెంటనే తగ్గిస్తాయి. దీంతో అలసట, నీరసం వస్తాయి. మైదా మానేయడం వల్ల ఈ మార్పులు తగ్గి, శక్తి స్థాయి సంతులితంగా ఉంటుంది. ఆకలి కూడా నియంత్రణలోకి వస్తుంది. మైదా ఎక్కువసేపు తృప్తిని ఇవ్వదు కాబట్టి తరచూ తినాలనిపిస్తుంది. కానీ ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు నిండుగా అనిపించి అనవసరంగా తినడం తగ్గుతుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది.

చర్మ సంరక్షణకు..

మైదా పదార్థాల్లో ఎక్కువగా ఖాళీ క్యాలరీలు, చక్కెరలు, కొవ్వు ఉంటాయి. వీటిని తగ్గించడం వల్ల అదనపు క్యాలరీలు తగ్గి, కొంతవరకు బరువు నియంత్రణలోకి వస్తుంది. ఉబ్బరం కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. చర్మంపై కూడా స్వల్ప మార్పులు కనిపిస్తాయి. ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడంతో శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, మొటిమలు లేదా చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. మైదా మానేసిన మొదటి రోజుల్లో తినాలనే కోరికలు పెరగవచ్చు. ముఖ్యంగా బ్రెడ్, బేకరీ పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారికి ఇది సహజమే. అయితే కొద్ది రోజుల్లోనే శరీరం అలవాటు పడడంతో ఈ కోరికలు తగ్గిపోతాయి. మైదా పిండిని మానేయడం వల్ల ఈ విధంగా మన శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

వీటిని తీసుకోవాలి..

మైదాను మానేటప్పుడు దానికి బదులుగా సంపూర్ణ గోధుమలు, జొన్నలు, రాగులు, ఓట్స్, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం అవసరం. కేవలం మైదాను మానేయడం సరిపోదు, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండు వారాల పాటు మైదాను దూరం పెట్టడం ద్వారా శరీరంలో వచ్చే చిన్న మార్పులను గమనించవచ్చు. ఇది కఠిన నియమం కాదు, కానీ మన ఆహారం శరీరంపై ఎలా ప్రభావం చూపుతుందో అర్థం చేసుకునేందుకు మంచి అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.



ఈ లక్షణాలు కనిపిస్తే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం సరిగ్గా లేనట్లే.. ఏం చేయాలంటే..?

ణఅస్వర్అజవ ూఎర్వఎ । ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు, ప్రాసెస్డ్ ఆహారం, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలతో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎక్కువమందిలో కనిపిస్తున్నాయి. చాలా సందర్భాల్లో బయటికి కనిపించే లక్షణాలనే పట్టించుకుంటారు కానీ వాటి మూల కారణం గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంతో సంబంధం ఉండొచ్చని గుర్తించరు. అందుకే గట్ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరం. ఇక శరీర ఆరోగ్యానికి గట్ ఎంత ముఖ్యమో కొత్త పరిశోధనలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.

సెకండ్ బ్రెయిన్ గా పిలిచే గట్ సరిగా పనిచేయకపోతే, అది కేవలం జీర్ణక్రియకే కాకుండా మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. 16వ ప్రోబయోటిక్ సింపోజియంలో నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్‌లో 10 మందిలో 7 మంది ఏదో ఒక గట్ సమస్యతో బాధపడుతున్నారని వెల్లడైంది.

జీర్ణ వ్యవస్థలో వాపు పెరిగితే..

గట్ అసమతుల్యతఅనేది చాలా సార్లు స్పష్టంగా కనిపించని లక్షణాల ద్వారా బయటపడుతుంది. వీటిని సాధారణంగా గమనించకుండా వదిలేస్తారు. అయితే ఈ సంకేతాలను ముందుగానే గుర్తిస్తే, ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. గట్ అసమతుల్యతను సూచించే సంకేతాల గురించి వైద్యులు వివరిస్తున్నారు. గట్ అసమతుల్యతకు ఒక ముఖ్య సంకేతం తలలో నిరంతరం చుండ్రు లేదా దురద. గట్‌లో ఇన్‌ఫ్లమేషన్ పెరిగితే అది చర్మంపై కూడా ప్రభావం చూపుతుంది. మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత కోల్పోతే ఈ సమస్యలు వస్తాయి. అలాగే కారణం తెలియని అలసట కూడా గట్ సమస్యలకు సంకేతంగా నిలుస్తుంది. సరిపడా విశ్రాంతి తీసుకున్నా కూడా అలసటగా అనిపిస్తే, అది శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా శోషించకపోవడం వల్ల అవుతుంది. చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం..

మూడవ లక్షణం మూడ్ స్వింగ్స్ లేదా ఆందోళన. గట్, మెదడు మధ్య ఉన్న సంబంధం (గట్–బ్రెయిన్ యాక్సిస్) వల్ల గట్ ఆరోగ్యం ప్రభావితం అయితే సెరోటోనిన్ ఉత్పత్తి తగ్గి భావోద్వేగాల్లో మార్పులు వస్తాయి. అలాగే బ్లోటింగ్ (ఉబ్బరం), అసమాన మల విసర్జన కూడా గట్ సమస్యలకు ప్రధాన సంకేతాలు. ఇవి ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్ వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ లక్షణాలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం కూడా గట్ అసమతుల్యతకు మరో సూచన. గట్‌లో చెడు బ్యాక్టీరియా పెరిగితే అవి చక్కెరపై ఆధారపడతాయి. దీంతో తీపి తినాలనే కోరిక పెరుగుతుంది. చర్మంపై మొటిమలు లేదా బ్రేకౌట్స్ రావడం కూడా గట్ ఆరోగ్యంతో సంబంధం కలిగి ఉంటుంది.

అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ ను తింటే..

అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల గట్ బలహీనపడి చర్మ సమస్యలు పెరుగుతాయి. తరచూ జలుబు, ఇన్ఫెక్షన్లు రావడం లేదా రోగనిరోధక శక్తి తగ్గడం కూడా గట్ సమస్యల వల్లే జరుగుతుంది. ఎందుకంటే శరీరంలోని 70 ఇమ్యూన్ కణాలు గట్‌లోనే ఉంటాయి. ఇక గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం, ఫెర్మెంటెడ్ ఫుడ్స్ తీసుకోవడం, తగినంత నీరు తాగడం అవసరం. అలాగే సరైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, రోజువారీ వ్యాయామం కూడా ముఖ్యమైనవి. గట్ ఆరోగ్యం శరీర మొత్తం ఆరోగ్యానికి పునాది. శరీరం ఇచ్చే చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైతే వైద్యులను సంప్రదించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

హద్దుల్లో ఉండండి

బాడీ షేమింగ్ ట్రోలర్స్‌పై పాయల్ రాజ్‌పుత్ ఫైర్



టాలీవుడ్ బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ (గ్రుఖుశ్రీ ఛుయజూబ్) సోషల్ మీడియా వేదికగా అసభ్యకర కామెంట్స్ చేసే ట్రోలర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆర్ఎక్స్ 100' చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'వెంకీ మామ', 'మంగళవారం' వంటి చిత్రాల్లో విభిన్నమైన నటనతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పాయల్.. ఇటీవల తన బాడీ షేప్‌ను టార్గెట్ చేస్తూ నెట్టింట కొందరు చేస్తున్న వల్గర్ ట్రోలింగ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. తన తాజా వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, అసభ్యకరమైన రీతిలో కామెంట్లు, అసభ్యకర "మీలాంటి వారిని చూస్తే సిగ్గేస్తోంది! నా శరీర రూపాన్ని ప్రస్తావిస్తూ ఆ వీడియోలను షేర్ చేస్తూ, అసహ్యకరమైన కామెంట్స్ రాస్తున్న ప్రతి ఒక్కరికీ సిగ్గుండాలి. ఇది నా శరీరం.. నా సైజ్.. నా గర్వం. నా శరీరం మీ డిబేట్‌లకు, మీ చెత్త అభిప్రాయాలకు లేదా మీ అసభ్యతకు చర్చనీయాంశం కాదు. మీ హద్దుల్లో మీరు ఉండండి.. మీ పనేదో మీరు చూసుకోండి!" అంటూ హెచ్చరించారు.

నవరాత్రి వేడుకల్లో మాళవిక మోహనన్ సందడి..



కాజల్‌కు టాలీవుడ్‌లో తగ్గుతున్న అవకాశాలు..

బాలీవుడ్ వైపు అడుగులు?

గ్లామర్ గాళ్స్ గేమ్‌లో తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న 'చందమామ' కాజల్ అగర్వాల్ ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన వరుస సినిమాలతో సందడి చేసిన ఈ బ్యూటీ.. ఇప్పుడు తెలుగు సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చూసిన కాజల్.. ఇకపై బాలీవుడ్ ప్రాజెక్టులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబోతుందా!? టాలీవుడ్‌కు క్రమంగా దూరమవుతోందా? అనే చర్చలు ఫిల్మ్ సర్కిల్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.కాజల్ పేరు వినిపిస్తే చాలు.. అందమైన చిరునవ్వు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, గ్లామర్‌తో కూడిన స్క్రీన్ ప్రెజెన్స్ గుర్తొస్తాయి. టాలీవుడ్‌తో తన జర్నీని మొదలుపెట్టిన ఈ బ్యూటీ.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలను అందిపుచ్చుకుంది. కమర్షియల్ ఎంటర్‌టైనర్స్ నుంచి ఫ్యామిలీ డ్రామాల వరకు విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. తనదైన స్టైల్, స్క్రీన్ అప్పీల్‌తో యూత్‌లోనూ మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఒక దశలో టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో తన పేరును బలంగా నిలబెట్టుకున్న కాజల్.. దశాబ్దానికి పైగా వెండితెరపై తనదైన ముద్ర వేసింది.





'రామాయణం' నుంచి రావణాసురుడిగా యశ్ అదిరిపోయే గ్లింప్స్..

శివ తాండవ సోత్రంతో భీభత్సం

నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'రామాయణం' నుంచి మేకర్స్ దసరా పర్వదినం సందర్భంగా ఒక పవర్‌ఫుల్ మ్యూజికల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు
. ఈ చిత్రంలో రాక్‌స్టార్ యశ్ అత్యంత శక్తివంతమైన రావణాసురుడి పాత్రలో నటిస్తుండగా, రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ వీడియోలో యశ్ రావణుడి గెటప్‌లో కనిపిస్తూ తన ఇంటెన్స్ లుక్ మరియు భీకరమైన అభినయంతో అంచనాలను తారాస్థాయికి చేర్చారు. సుమారు రెండు నిమిషాల నిడివి గల ఈ వీడియోలో రావణుడి భక్తి, శివుడిపై అతనికి ఉన్న నిబద్ధతను ఎంతో గ్రాండ్‌గా చూపించారు. చేతిని కోసుకుని నుదుట త్రిపుండ్ర ధారణ చేయడం, శివుడి విగ్రహం ముందు హారతి ఇవ్వడం, ఆపై 'శివ తాండవస్తోత్రం' బ్యాక్‌గ్రౌండ్‌లో రావణుడు చేసే ఉగ్ర తాండవం ప్రేక్షకులను రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తున్నాయి. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించగా, డాక్టర్ కుమార్స్ విశ్వాస్ సాహిత్యం సమకూర్చారు. హిందీ వెర్షన్‌కు విశాల్ దద్లానీ తనత్రం అద్భుతమైన గాత్రం అందించారు.

దసరా కానుకగా కూతురి ఫోటో షేర్ చేసిన దీపికా-రణవీర్..

పాప పేరు ఏదంటే?



బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొనే, రణవీర్ సింగ్ తమ అభిమానులకు దసరా పర్వదినం సందర్భంగా అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. తమ చిన్నారి రెండవ కూతురి ఫోటోను షేర్ చేయడంతో పాటు ఆ పాప పేరు 'దేవి పదుకొనే సింగ్' అని అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ దంపతులకు 'దువా' అనే మరో కూతురు ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ లైఫ్ విషయానికి వస్తే, దీపికా షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమాతో పాటు అల్లు అర్జున్ సరసన 'రాకా' చిత్రంలో నటిస్తుండగా, రణవీర్ సింగ్ 'ధురంధర్' విజయాల జోరుతో పాటు కొత్తగా 'ప్రళయ్' అనే భారీ యాక్షన్ ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టారు. అటు పర్సనల్ లైఫ్, ఇటు కెరీర్‌పరంగా ఈ టాలెంటెడ్ కపుల్ ఫుల్ హ్యాపీ మూమెంట్స్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.